క్లుప్తంగా

సత్కారం



దేవరుప్పుల: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా కలెక్టరేట్‌లో ఉద్యమకారుల సన్మానోత్సవ కార్యక్రమంలో సింగరాజుపల్లికి చెందిన టీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు.. మంత్రి దయాకర్‌రావు, కలెక్టర్ శివలింగయ్యచే సత్కారం పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమలాంటి తెలంగాణ సాధన ఉద్యమకారులను ప్రభుత్వ పరంగా సత్కరించడంపై హర్షం వ్యక్తం చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పలు తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ కర్ల కృష్ణవేణి తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో మాట్లాడుతూ 6వ, 10వ తరగతుల్లో సీట్లు ఖాళీలు ఉన్నాయని అన్నారు. ఈ సీట్లను భర్తీ చేయడానికి ఈ నెల 28వ తేదీన పాఠశాల ఆవరణలో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు పరీక్షకు హాజరు కావాలని సూచించారు. ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

జఫర్‌గఢ్: వడ్డెగూడెంకు చెందిన తాటికాయల పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ రడపాక సుదర్శన్ బాధిత కుటుంబానికి రూ.2 వేల ఆర్థికసాయం గురువారం అందజేశారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిళి, యార నీలమ్మ సోమిరెడ్డి, రజిత భాష తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి తోడ్పాటు అభినందనీయం



దేవరుప్పుల: నిలువనీడ కోల్పోయిన బాధిత కుటుంబానికి బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ తోడ్పాటు అభినందనీయమని ఎంపీపీ బస్వ సావిత్రి అన్నారు. గురువారం మండలంలోని చింత బాయితండాలో ఇటీవ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన బాధితులు కునుసోతు విజయ, యాద దంపతులకు శ్రీకాంత్‌గౌడ్ సహకారంతో రూ.20 వేలను అందజేశారు. ధారవత్ తండా సర్పంచ్ బానోత్ గేమ్ నాయక్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్, జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉమేష్ ,గంథాలయ కమిటీ డైరెక్టర్ భిక్షపతి, గ్రామ పార్టీల అధ్యక్షుడు రాములు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రఘునాథపల్లి: మండలంలోని మాధారంలో తండ్రి మందలించాడని మద్దెబోయిన కృష్ణమూర్తి (25) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. సమాచారం తెలుసుకున్న టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర గురువారం పార్టీ నాయకులతో కలిసి మాదారం చేరుకొని మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగాల సుభాస్‌చందర్‌రెడ్డి, నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, అనిల్‌గౌడ్, కోళ్ల రవిగౌడ్, కావటి భాస్కర్, హయతలి, షబ్బీర్‌మియా, గొట్టం కరుణాకర్‌రెడ్డి, మనోహర్, పోకల శ్రీనివాస్, నాగరాజు, యాకుబ్‌పాషాతో పాటు తదితరులు ఉన్నారు.

ఉప్పుగల్లులో..

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లుకు చెందిన వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య చిన్న కుమారుడు లోకేష్ ఇటీవల మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకుడు చిట్టిమళ్ల కృష్ణమూర్తి పార్టీ బృందంతో కలిసి బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. నాయకులు రాజేందర్, పోరెడ్డి సత్యనారాయణరెడ్డి, సాంబరాజు, శీనయ్య, జయపాల్‌రెడ్డి, రాజహంస తదితరులు ఉన్నారు.

'శిలాఫలకంపై బీఆర్‌ఎస్ నాయకుల పేర్ల తొలగించాలి'

దేవరుప్పుల: మండల పరిషత్ ఆవరణ ప్రహరీపై అమరవీరుల స్మారక స్తూపం ప్రారంభ శిలాఫలకంపై బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల పేర్లు పెట్టడం తగదని, వాటిని తొలగించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో తెలంగాణ అమరుల స్మారక చిహ్నం ఏర్పాటు ప్రక్రియకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.

కొడకండ్ల: శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాలర్పిస్తున్న నాయకులు



నర్మెట ఎంపీడీఓ కార్యాలయంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య



అమరవీరుల త్యాగాలు మరువలేనివి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాతిపిత, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్, అమరవీరుల స్తూపం, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అమరుల త్యాగాలు మరువలేనివని పలువురు కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



రఘునాథపల్లిలో.. ఎంపీపీ, ఎంపీడీఓ తదితరులు



బచ్చన్నపేటలో..



జనగామ రూరల్: నివాళులర్పిస్తున్న ఎంపీపీ కళింగరాజు తదితరులు



చిల్పూరులో.. సర్పంచ్ తదితరులు



తరిగొప్పులలో మౌనం పాటిస్తున్న నాయకులు



లింగాలఘణపురం: ఎంపీడీఓ కార్యాలయంలో..



జఫర్‌గఢ్‌లో.. ఎంపీపీ, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు

క్విజ్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న లకావత్ ధన్వంతి

స్టేషన్‌ఘన్‌పూర్: రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, క్విజ్ కాంపిటీషన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ లకావత్ ధన్వంతి అన్నారు. రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను విజయవంతం చేసేందుకు డివిజన్ కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు గురువారం అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ధన్వంతి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అవినీతి అధికమైందన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో సీఎం కేసీఆర్ ప్రజలకు చేసిన హామీలను విస్మరించి అందినకాడికి దండుకున్నాడని మండిపడ్డారు. యువతను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేలా నిర్వహిస్తున్న రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను విజయవంతం చేసేలా పార్టీ శ్రేణులు పాటుపడాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డితో పాటు వివిధ మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి



ఎన్పీడీసీఎల్ కార్యాలయ ఆవరణలో..



నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి

జనగామ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని జనగామ జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన అమరుల సంస్మరణ దినోత్సవలో అమరులకు ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ వసంత, జెడ్పీటీసీలు, అన్ని శాఖల ఉన్నతాధి కారులు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్‌తో పాటు అమరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆనతరం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ అమరుల సంస్మరణ తీర్మానం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చెర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీలు, కో–ఆప్షన్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో..

జిల్లా విద్యుత్ కార్యాలయం(ఎన్పీడీసీఎల్)లో ఎస్ఈ వేణుమాధవ్ ఆధ్వర్యంలో సంస్థ ఉద్యోగులు అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఏ. జయరాజ్, డివిజనల్ ఇంజనీర్/టెక్నికల్ రవి శంకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో..

జనగామ మున్సిపల్‌లో తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు కౌన్సిలర్లు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య అధ్యక్షతన అమరుల సంస్మరణ దినోత్సవం నేపథ్యంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ తెలంగాణ కోసం అమరులైన కుటుంబాలకు ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు అందించడం లేదన్నారు. మహిళా కౌన్సిలర్ బండ పద్మ మాట్లాడుతూ తెలంగాణ కోసం తన భర్త బండ యాదగిరి రెడ్డి 365 రోజులు చౌరస్తాలో అందుబాటులో ఉంటూ పోరాటం చేశాడన్నారు. మరో కౌన్సిలర్ పేర్ని స్వరూప మాట్లాడుతూ తెలంగాణ కోసం ఉద్యమం చేసిన నాయకులను గుర్తించి, మున్సిపల్ తరఫున వారిని గౌరవించాన్నారు. మున్సిపల్ కమిషనర్ రజిత, వైస్ చైర్మన్ రాంప్రసాద్, కౌన్సిలర్లు తాళ్ల సురేష్‌రెడ్డి, జూకంటి లక్ష్మి, ముస్త్యాల దయాకర్, గాదెపాక రాంచందర్, కర్రె శ్రీనివాస్, ఎండి సమద్, మల్లిగారి చంద్రకళరాజు, నీల శ్రీజరాం మ్యోహన్, శ్రీలత, పగిడిపాటి సుధాసుగుణాకర్ రాజు, వాంకుడోత్ అనిత, దేవరాయ నాగరాజు, గుర్రం భూలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు మసిఉర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కౌన్సిలర్లు, అధికారులు

పోస్ట్‌మన్‌కు సన్మానం



నర్మెట: పదవీవిరమణ పొందిన ఎండి షమీయొద్దీన్ (జీడీఎస్‌పీ)ను మండలకేంద్రానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు గురువారం సన్మానించారు. మండలకేంద్రంలోని బీపీఓలో గత 36 ఏళ్లుగా పోస్ట్‌మన్‌గా విశిష్టసేవలందించిన ఆయన ఇక్కడి ప్రజలకు తలలోనాలుకగా నిలిచారని కొనియాడారు. ఈసందర్భంగా సర్పంచ్ ఆమెడపు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, ప్రత్యేక అధికారి ప్రియాంక, బీపీఎం నిఖిత, కార్యదర్శి సుకేశ్, ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ గట్టయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్ , బాలకృష్ణ, మహేందర్, కుమార్ ఉన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ



పాలకుర్తి: మండలంలోని వల్మిడి పాఠశాల విద్యార్థులకు హనుమకొండకు చెందిన నాగమల్ల కల్యాణి రూ.13 వేల విలువైన నోట్‌బుక్స్, స్టేషనరీని గురువారం పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామకృష్ణయ్య హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

- ప్రజా సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య



బచ్చన్నపేట: మాట్లాడుతున్న వీరయ్య

బచ్చన్నపేట: పోచన్నపేటకు చెందిన రిటైర్డ్ ఎంపీడీఓ నల్ల రామకృష్ణయ్య హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ప్రజా సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. గురువారం మృతుడి కుటుంబ సభ్యులను కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్‌బాబుతో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గోపాల్‌నగర్ సర్వే నంబర్ 174లోని ప్రభుత్వ భూమిని ఇళ్లలేని పేదలకు పంచాలని రామకృష్ణయ్య ఐదేళ్లుగా వివిధ రూపాల్లో పోరాటం చేయడంతోపాటు మండలంలోని అధికారులు, పాలకుల అక్రమాలను సమాచార హక్కు చట్టం ద్వారా సేకరిస్తున్నాడని అన్నారు. ఈ విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకుపోయినా ఏడాది కాలంగా పట్టించుకోకుండా కాలయాపన చేశారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల అవినీతి బయట పడుతుందని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి భర్త అంజయ్య సుపారీ గ్యాంగ్‌తో హత్య చేయించాడన్నారు. భూములను లాక్కోవడం పనిగా పెట్టుకున్న అంజయ్య చివరకు సొంత బావమరిది భార్యను సైతం హత్య చేయించాడని పేర్కొన్నారు. అంజయ్యతోపాటు, ఆయనకు సహకరించిన నాయకులకు శిక్ష పడేలా పోలీసులు చూడాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తూటి దేవదానం, ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

జనగామ రూరల్: రామకృష్ణయ్య హత్యకు కారకులైపై న్యాయవిచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షంచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.రాజారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవనంలో జిల్లా ఆది సాయన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుగుణ్మ, ఆకుల శ్రీనివాస్, జనార్దన్, రమేష్, యాదగిరి, మధు, తోట రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బోర్ పనులు ప్రారంభం

తరిగొప్పుల: మండల పరిషత్ నిధులతో మండల కేంద్రంలో అంబేడ్కర్ కమ్యూనిటీ భవనం వద్ద బోరు వెల్ పనులను గురువారం ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్‌గౌడ్ ప్రారంభించారు. తాగునీటి కోసం రూ.1.35 లక్షలతో బోర్ వేయించినట్లు చెప్పారు. సర్పంచ్ దామెర ప్రభుదాస్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, ఉప్పలయ్య, అంకం శ్రీనివాస్, జైపాల్, చెన్నూరి శేఖర్, కాతా టోని, సుదర్శనం ఉన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



పాలకుర్తి: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

చిల్పూరు/పాలకుర్తి: బీఆర్‌ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ పలు మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు నారాయణ నాయక్, సోమేశ్వర్‌రావు, సత్యనారాయణ, సాదం గట్టేష్, లవన్‌కుమార్, రాజేశ్వర్, పరమేశ్వర్, బాలరాజు, కిష్టయ్య, రాజయ్య, శివ శంకర్, కుమారస్వామి, కృష్ణమూర్తి, సురేష్ నాయక్, రాంరెడ్డి పాల్గొన్నారు.

సూపర్ మార్కెట్‌లో చోరీ

- పక్కనే ఉన్న కిరాణా దుకాణంలో సైతం..

జనగామ: జిల్లా కేంద్రంలోని ఓ సూపర్ మార్కెట్‌తో పాటు పక్కనే ఉన్న కిరాణా దుకాణంలో చోరీ జరిగిన సంఘటన గురువారం వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని హైదరాబాద్ ప్రధాన హైవేకు ఆనుకుని ఉన్న ట్రాలీ బాయ్ సూపర్ మార్కెట్‌లో గురువారం తెల్లవారుజామున చోరీ జరిగింది. ద్విచక్ర వాహనంపై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి సూపర్ మార్కెట్ షెట్టర్ తాళం పగుల గొట్టాడు. షెట్టర్ పైకి తెరిచి అద్దంతో అమర్చిన డోర్‌ను తీసి లోపలకు వెళ్లి సీసీ కెమెరాలను పని చేయకుండా ప్రయత్నం చేశాడు. అది విఫలం కావడంతో అలా గే వదిలేసి కౌంటర్‌లో ఉన్న కొంతమొత్తం నగదును ఎత్తుకెళ్లాడు. తిరిగి వెళ్లే క్రమంలో పక్కనే ఉన్న కిరాణా దుకాణంలో సైతం దూరి అందులో ఉన్న నగదు తీసుకు వెళ్లినట్లు తెలిసింది. రాత్రి నుంచి తెల్లవారు జాము వరకు ఇంటర్ సెప్టార్ వాహనాల్లో గస్తీ తిరిగే పోలీసులకు ప్రధాన రోడ్డుకు అనుకుని ఉన్న సూపర్ మార్కెట్ షెట్టర్ తాళం పగుల గొట్టి లోపలకు వెళ్లే వరకు అనుమానం కలగలేదా అనే సందేహం వ్యక్తం మవుతుంది. గుర్తుతెలియని వ్యక్తి కదలికలు పూర్తిగా సీసీ కెమెరాల రికార్డు కాగా, సదరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై రంగంలోకి దిగిన పోలీసులు విచారణ ప్రారంభించారు.



చోరీ జరిగిన సూపర్ మార్కెట్



సూపర్ మార్కెట్‌లో సీసీ కెమెరాలో రికార్డు అయిన గుర్తు తెలియని వ్యక్తి కదలికలు

రూ.50వేల విలువైన ఐరన్ పైపుల..

స్టేషన్ ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ. 50వేల విలువైన ఐరన్ పైపులు చోరికి గురైన సంఘటన గురువారం స్టేషన్ ఘన్‌పూర్‌లో చోటు చేసుకుంది. కాంట్రాక్టర్ యార శారద తెలిపిన వివరాల ప్రకారం.. ఘన్‌పూర్‌లోని ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం కోసం 20 క్వింటాళ్ల ఐరన్‌పైపులు పాఠశాలలో అమర్చారు. లేబర్ కొరతతో పనుల్లో జాప్యం జరుగుతున్నాయి. ఈక్రమంలో గురువారం ఉదయం పాఠశాలకు వెళ్లి చూసే సరిగా 15 క్వింటాళ్ల పైపులు అపహరణకు గురైనట్లు గుర్తించారు. ఈవిషయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేసినట్లు కాంట్రాక్టర్ తెలిపారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



బచ్చన్నపేట: అవగాహన కల్పిస్తున్న బీరప్ప



రఘునాథపల్లి: ఇంటింటి కార్యక్రమం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

బచ్చన్నపేట: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. గురువారం ఇంటింటికి బీజేపీ మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండలంలోని తమ్మడపల్లిలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం 9ఏళ్ల పాలనలలో దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక నిధులను మంజూరు చేశారని అన్నారు. నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, నాయకులు రామయ్య, రాజు, మహేష్, నరేందర్‌రెడ్డి, పాండు, శివకుమార్ పాల్గొన్నారు.

హామీలు విస్మరించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం

రఘునాథపల్లి: గత ఎన్నికల ముందు చేసిన వాగ్దాలను అమలు చేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని బీజేపీ మండల అధ్యక్షుడు వల్లాల వెంకటేష్‌యాదవ్ అన్నారు. మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ద్యావర రాజు, బీజేవైం మండల అధ్యక్షుడు మల్కాపురం శ్రీకాంత్‌గౌడ్, పేర్నె మల్లేష్, కల్పగూరి అఖిల్, కృష్ణ, రాజేష్, తలకొక్కుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రానున్నది బీజేపీ పాలన..

నర్మెట: రానున్న ఎన్నికల్లో కేంద్ర రాష్ట్రాలలో బీజేపీ ఘన విజయం సాదిస్తుందని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలుగ్రామాల్లో గడపగడపకు కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాల కరపత్రాలను, స్టిక్కర్లను పంపిణీ చేయడంతోపాటు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాక్కం అనిల్ కుమార్, బూత్ అధ్యక్షులు ప్రభాకర్, జహంగీర్, చెవుల రాజు, మధు, శ్రీనివాస్, మధు, రాజు, రవి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు: రాబోయే ఎన్నికల్లోపు పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు దిలీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మధు, అశోక్, రామరాజు, రవీందర్ ఉన్నారు.

క్షేత్ర స్థాయిలో బీజేపీని బలోపేతం చేస్తాం..

కొడకండ్ల: క్షేత్ర స్థాయిలో బీజేపీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తామని బీజేపీ జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న, నియోజకవర్గ కో కన్వీనర్ కోటేశ్వర్‌రావు అన్నారు. బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ లక్ష్మక్కపల్లి, రేగుల, రంగాపురం, నర్సింగాపురం, కొడకండ్లలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ఉపాధ్యక్షుడు మల్లేష్, రమేష్, సమ్మయ్య, రాములు, నాగయ్య పాల్గొన్నారు.

రోడ్డుపై విరిగిపడిన చెట్టు.. ట్రాఫిక్‌కు అంతరాయం



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లిలో గురువారం సాయంత్రం వీచిన ఈదురుగాలులకు శివునిపల్లి నుంచి పాలకుర్తికి వెళ్లేరోడ్డుకు పక్కన ఉన్న పెద్ద తుమ్మచెట్టు ఒక్కసారిగా కూలి రోడ్డుపై పడింది. ఆ సమయంలో రోడ్డుపై ఎలాంటి వాహనాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కాగా రోడ్డుకు అడ్డంగా చెట్టు పడటంతో దాదాపు అరగంటకు పైగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. ముసురు వర్షం, రోడ్డుకు అడ్డంగా చెట్టుతో అరగంటకు పైగా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచాయి. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఎట్టకేలకు అక్కడకు చేరుకుని పొక్లెయినర్‌తో చెట్టును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్‌చేశారు.